ప్రభుత్వ పథకాలు పేదలకు చేర్చడమే లక్ష్యం


మాట్లాడుతున్న జిల్లా ప్రభారి అధికారి రామచంద్రుడు

కురిచేడు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు అందించే సంక్షేమ, అభివృద్ధి పథకాలు ప్రజలకు చేరుతున్నాయా?లేదా అనే అంశాలను పరిశీలించేందుకే గ్రామసభలు నిర్వహిస్తామని జిల్లా ప్రభారి అధికారి యం. రామచంద్రుడు పేర్కొన్నారు. కల్లూరులో సర్పంచ్ సాదం రాజేశ్వరి అధ్యక్షతన ఆదివారం జరిగిన వికాస్‌భారత్ సంకల్పయాత్రకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పేదల కోసం 17 రకాల పథకాలు అమల్లో ఉన్నాయని వివరించారు. ప్రభుత్వాలు ఇచ్చే సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని పీఈఓ యం. సుబ్బారావు తెలిపారు. డ్రోన్‌ల ద్వారా రోజుకు 80 ఎకరాల వరకు పంటలకు పిచికారీ తేలికగా చేయవచ్చన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎంతవరకు ప్రజలకు చేరాయనే విషయాన్ని ఈ యాత్ర ద్వారా తెలుసుకోవచ్చని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి పేర్కొన్నారు. ఎంపీపీ బెల్లం కోటేశ్వరమ్మ, బీసీ సెల్ కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మకాయల రాజయ్య, ఎంపీడీఓ కుసుమకుమారి, ఐసీడీఎస్ సీడీపీఓ భారతి, ఎంఈఓ వస్త్రాం నాయక్, ఏరియా కోఆర్డినేటర్ వసుంధరాదేవి, ఏపీఎం జాన్ సైమన్, హౌసింగ్ ఏఈ మనోహర్, వ్యవసాయాధికారి పి. మధుబాబు, ఏఈఆర్డీ ఆర్‌పీఎస్ ప్రసాదరావు, నాయకులు ఎస్. నాసరయ్య, పి. పెద్ద పెద్దయ్య, ఊట్ల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కరువు మండలంగా ప్రకటించాలి


తిరుపాల్ రెడ్డికి అర్జీ అందిస్తున్న రైతులు

బేస్తవారిపేట: బేస్తవారిపేటను కరువు మండలంగా ప్రకటించాలని రైతులు ఏపీ వ్యవసాయ సలహాదారులు ఐ. తిరుపాల్‌రెడ్డిని కోరారు. ఆదివారం పూసలపాడులో కంది, జొన్న, మొక్కజొన్న పంటలను పరిశీలించారు. కంది, మొక్కజొన్న, మినుము, పత్తి, మిరప పంటలను సాగు చేశామని, వర్షాభావ పరిస్థితులతో పంటలు ఎండిపోయాయన్నారు. నష్ట పరిహారం వచ్చేలా చర్యలు తీసుకోవాలని రైతులు వినతిపత్రం అందించారు. రైతులకు టార్పాలిన్, సిల్పారీస్, యంత్ర పరికరాలు సబ్సిడీపై అందించాలని కోరారు. ఆర్‌బీకేలకు కేటాయించిన వలంటీర్లు సక్రమంగా విధులకు హాజరు కావడంలేదని అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు తెలిపారు. రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ సలహాదారులు తిరుపాల్‌రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా వ్యవసాయశాఖ జేడీ ఎస్. శ్రీనివాస నాయక్, కడప డీఏబీ చైర్మన్ ఓబుల కొండారెడ్డి, గిద్దలూరు వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు బాలాజీనాయక్, ఏఓ జక్కం మెర్సీ, వీఏఏలు పాల్గొన్నారు.

అయోధ్య అక్షతలతో శోభాయాత్ర


అయోధ్య అక్షతలతో ఊరేగింపు నిర్వహిస్తున్న హిందువులు

గిద్దలూరు రూరల్: అయోధ్య రామమందిరం నిర్మాణం సందర్భంగా హిందువులు పట్టణంలోని పట్టాభిరామస్వామి ఆలయం వద్ద నుంచి వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయం వరకు ఆదివారం శోభా యాత్ర ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గిద్దలూరు నియోజకవర్గాల దేవాలయాల కమిటీ కన్వీనర్ చేరెడ్డి ఎర్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి హిందువు కల అయోధ్యలో రామమందిరం నిర్మాణం అన్నారు. కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు బూజుమేకల రాజు, వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం కమిటీ అధ్యక్షుడు గర్రె సత్యనారాయణ, కార్యదర్శి తుమ్మలపెంట సత్యనారాయణ, కోశాధికారి నరసింహులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం


వీరాంజనేయులు కుటుంబానికి సరుకులు అందజేస్తున్న నాయకులు, పెద్దలు

ముండ్లమూరు: మండలంలోని భీమవరం గ్రామానికి చెందిన రాయపూడి వీరాంజనేయులు కుటుంబానికి దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ఆదివారం నిత్యావసరాలు అందజేశారు. వీరాంజనేయులు ఇళ్లు నాలుగు రోజుల క్రితం అగ్నికి ఆహుతి అయింది. ఈ ప్రమాదంలో వీరాంజనేయులు సర్వం కోల్పోయాడు. దీంతో డీబీఆర్‌సీ జిల్లా కార్యదర్శి దార్ల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, టార్పాలిన్ పట్టలు, దుస్తులు అందజేశారు. మాజీ సర్పంచ్ గుర్రాల దేవమ్మ, డీబీఆర్‌సీ ఏరియా కోఆర్డినేటర్ జి. వెంకట్రావు, నాయకులు అనంతయ్య, పాపారావు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేడు కల్పతరువు దినోత్సవం

గిద్దలూరు రూరల్: శ్రీరామక్రిష్ణ పరమహంస తన శిష్యులకు భక్తి, జ్ఞాన, వైరాగ్యాన్ని ప్రసాదించిన రోజు సందర్భంగా జనవరి 1న కల్పతరువు దినోత్సవంగా జరుపుకుంటామని రామక్రిష్ణ ధ్యాన మందిరం నిర్వాహకులు పి.హనుమంతారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రామక్రిష్ణ ధ్యాన మందిరంలో ప్రత్యేక భక్తి కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు.

కోడి పందేల స్థావరంపై దాడి

తాళ్లూరు (ముండ్లమూరు): మండలంలోని లక్కవరం గ్రామ శివారు ప్రాంతంలో కోడి పందాల స్థావరంపై ఆదివారం పోలీసులు, స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడి చేశారు. ఈ దాడిలో కోడి పందెం ఆడుతున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి ఆరు కోళ్లు, ఐదు వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌ఐ వైవీ రమణయ్య తెలిపారు. కేసు నమోదు చేసి వారిని కోర్టుకి హాజరు పరుస్తామన్నారు.

న్యూస్‌రీల్

నూతన సంవత్సర శుభాకాంక్షలు

● ఎమ్మెల్యే కేపీ నూతన సంవత్సర శుభాకాంక్షలు


ఎమ్మెల్యే కేపీ

మార్కాపురం: నూతన సంవత్సరాన్ని మార్కాపురం నియోజకవర్గ ప్రజలు ఘనంగా నిర్వహించుకోవాలని మార్కాపురం ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి ఆకాంక్షించారు. నూతన సంవత్సరంలో అందరూ సంతోషంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

కురిచేడు: నూతన సంవత్సరం మండల ప్రజలు సుఖ సంతోషాలతో జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి తెలిపారు. నూతన సంవత్సరం సందర్భంగా మండల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

దొనకొండ: ఎంపీపీ బొరిగొర్ల ఉషామురళి, మాజీ కన్వీనర్ కాకర్ల క్రిష్టారెడ్డి వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

మున్సిపల్ కమిషనర్‌గా రవీంద్ర బాధ్యతలు స్వీకరణ


డి.రవీంద్ర

మార్కాపురం టౌన్: మార్కాపురం మున్సిపల్ కమిషనర్‌గా డి.రవీంద్ర ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు గుంటూరు కార్పొరేషన్‌లో డిప్యూటీ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తూ పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు పారిశుధ్యం, మంచినీటి సరఫరా తదితర సౌకర్యాలు కల్పించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తానని తెలిపారు. ఇక్కడ పనిచేస్తున్న గిరి కుమార్ గుంటూరు డీఎంఏ కార్యాలయానికి బదిలీ అయ్యారు.

ఉత్సాహంగా రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ పోటీలు


విజేతలతో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ

చీమకుర్తి: రాష్ట్రస్థాయి 42వ సబ్ జూనియర్ షూటింగ్ బాల్ పోటీలు శనివారం, ఆదివారం రెండు రోజుల పాటు పేర్నమిట్ట జిల్లా పరిషత్ హైస్కూల్లో ఉత్సాహంగా జరిగాయి. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పోటీలను ప్రారంభించడంతో పాటు విజేతలకు బహుమతులు అందించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి 400 మంది క్రీడాకారులు పోటీల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో హైస్కూలు హెచ్ఎం పార్వతిశాంతి, పీడీల అసోసియేషన్ సభ్యులు, షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రతినిధులు, వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, జెడ్పీటీసీ దుంపా రమణమ్మ, స్థానిక ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రేపటి నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష

మద్దిపాడు: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమాన్ని మండలంలోని మల్లవరం గ్రామంలో మంగళవారం నుంచి ప్రారంభిస్తున్నట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ రాజ్యలక్ష్మి తెలిపారు. రాష్ట్ర సెకండరీ హెల్త్ సర్వీసెస్ జాయింట్ డైరెక్టర్ పీ సరళమ్మతో కలిసి ఆదివారం మద్దిపాడు పీహెచ్‌సీకి వెళ్లిన డీఎంహెచ్‌ఓ.. అక్కడున్న మందులు, మెడికల్ టెస్టులకు సంబంధించిన కిట్లు, కేస్ షీట్లు, ఫోల్డర్లు అన్నీ అందాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. జనవరి 2వ తేదీ నుంచి ప్రతి నెలా నాలుగు రోజులపాటు మండలంలోని అన్ని సచివాలయాల్లో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. కలెక్టర్ దినేష్‌కుమార్ క్యాంపును ప్రారంభించనున్నట్లు చెప్పారు. ప్రజలు విరివిగా క్యాంపులను వినియోగించుకుని ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీసీహెచ్‌ఎస్ డాక్టర్ కేఎస్ఎస్ మూర్తి, ఆస్పత్రి డాక్టర్లు ఆనందమోహన్, శ్రావణ్, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

దివ్యాంగులకు నిత్యావసరాల పంపిణీ

చీమకుర్తి: చీమకుర్తిలోని బధిరుల పాఠశాలకు చెందిన దివ్యాంగులకు ఎస్సై రామిరెడ్డి చేతుల మీదుగా ఆదివారం నిత్యావసరాలు పంపిణీ చేశారు. దాంతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చీమకుర్తి మండల లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రామతీర్థంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతి నెలా దివ్యాంగుల పాఠశాల విద్యార్థులకు నిత్యావసరాల ఖర్చుల నిమిత్తం రూ.3 వేలు అందించనున్నట్లు తెలిపారు. ఎస్సై రామిరెడ్డి మాట్లాడుతూ లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. గ్రానైట్ యజమాని చలువాది బదరీనారాయణ, డాక్టర్ బీ జవహర్, మాజీ జెడ్పీటీసీ గోగినేని వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ మేదరమెట్ల శ్రీనివాసులు, స్థానిక నాయకులు చిన్నపురెడ్డి మస్తాన్‌రెడ్డి, లగడపాటి శ్రీనివాసరావు, సూరంపల్లి హనుమంతరావు, గ్రానైట్ ఫ్యాక్టరీ ఓనర్స్, లారీ ఓనర్స్ పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ మండల కమిటీల ఎంపిక

గిద్దలూరు, యర్రగొండపాలెం నియోజకవర్గంలోని వైఎస్సార్ సీపీ మండలాల కమిటీలను పార్టీ కేంద్ర కార్యాలయం విడుదల చేసింది. వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నూతన కమిటీలను నియమించారు.

బేస్తవారిపేట/యర్రగొండపాలెం:



గిద్దలూరు నియోజకవర్గం...

గిద్దలూరు: మండల పార్టీ అధ్యక్షునిగా పి. రామకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా పగడాల వెంకటేశ్వర్లు, ఎం. చంద్రశేఖర్, జనరల్ సెక్రటరీలుగా కోట రమేష్, డి. అబ్రహం, బి. శంకర్ నాయక్, ట్రెజరర్‌గా దరిశి శ్రీను, సెక్రటరీలుగా వి. రామకృష్ణారెడ్డి, షేక్ బాషా లారీ, ప్రొద్దుటూర్ శ్రీను, నెమిలయ్య, షేక్ రఫీ, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఎం. కాశీరావు, పాపారాయుడు, రోశయ్య, హనుమంతురెడ్డి, డి. శ్రీనివాసనాయక్, సీహెచ్ కోటేశ్వరరావు, పోలురాజు, పొట్టి తిరుమలయ్య, పోతిరెడ్డి, బీ శ్రీను, గంగయ్య, షేక్ వలి, ఏ. రాజేష్, షేక్ జమాల్ వలి, బి. ఓబులరావును నియమించారు.

కంభం మండలం..

వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షునిగా గొంగటి చెన్నారెడ్డి, ఉపాధ్యక్షునిగా అంగం నాగేశ్వరరావు, బాజీద్‌బాషా షేక్, జనరల్ సెక్రటరీలుగా షేక్ జాకీర్, ఈద సుభాష్, ట్రెజరర్‌గా కందుల రాజశేఖరరెడ్డి, సెక్రటరీలుగా పెర్లి గుండయ్య, నల్లబోతుల చిన్న పోలయ్య, ఖాశీంవలి(జగన్), పెద్ద కోటేశ్వరరావు, రాజేశ్వరరావు, జింకా మధు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా గురకా సుబ్బరాయుడు, గజ్జా అంకయ్యగౌడ్, నర్రా వెంకట సుబ్బయ్య, జె. సుందరరావు, రావూరి చిన్న వెంకటరాజు, కాటంరెడ్డి నాగేశ్వరరెడ్డి, దూదేకుల హజరత్, కమతం శివారెడ్డి, షేక్ నాయబ్ రసూల్, పిక్కిలి గురవయ్య, నరాల కాశిరెడ్డి, బత్తుల రాజక్రిష్ణ, పెరుమారెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, సందిరెడ్డి మోహన్‌రెడ్డి, కాలె వెంకటేశ్వర్లును నియమించారు.

గిద్దలూరు నగర పంచాయతీ..

వైఎస్సార్ సీపీ నగర పంచాయతీ అధ్యక్షునిగా హరూన్ రసీద్, ఉపాధ్యక్షులుగా అమవరపు శ్రీకాంత్‌రెడ్డి, దేమా శ్రీరాములు, జనరల్ సెక్రటరీలుగా గర్రె సుబ్బారావు, షేక్ అబ్దుల్ గఫార్, ట్రెజరర్‌గా పి. శివకుమార్, సెక్రటరీలుగా మెరస రామాంజనేయులు, సాదు సుధాకర్, ఉండేల గోపాలరెడ్డి, కమలపాటి వెంకటేశ్వర్లు, పొట్టి సుబ్బయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఏ. అంకయ్య, షేక్ వలిబాషా, షేక్ హుస్సేన్ పీరా, రామిరెడ్డి, షేక్ జమాల్‌వలి, సుధాకర్ రెడ్డి, చాటకొండు ప్రసాద్, ఎస్ఎండీ రసూల్, బి. ఓబులేసు, కె. బ్రహ్మయ్య, పెల్లూరి శ్రీనివాసులు, కె. గురవయ్య, ఎస్. రామకృష్ణ, పల్లె శ్రీనివాసరెడ్డి, పి. శ్రీనివాసయాదవ్‌ను నియమించారు.

కొమరోలు మండలం..

వైఎస్సార్ సీపీ కొమరోలు మండల అధ్యక్షునిగా బోయిళ్ల జనార్దన రెడ్డి, ఉపాధ్యక్షులుగా మేకల అవినాష్, గోల్కండ సుభాన్, జనరల్ సెక్రటరీలుగా భూమా శ్రీనివాసులు, ప్రభలేటి సిద్ధయ్య, సొంటం శేఖర్ రెడ్డి, ట్రెజరర్‌గా దర్శి రమణయ్య, సెక్రటరీలుగా ఏలూరి రమణయ్య, షేక్ యూనస్, పఠాన్ షన్నూ, సల్లగొలుసుల ప్రసాదరావు, మేకల నాగేంద్రుడు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా షేక్ ఖాశీం సాహెబ్, మందా ప్రభాకర్, వెంకటేశ్వర్లు, పోతుగంటి దస్తగిరి, కొత్తకోట శ్రీనివాసులు, కొనకల వెంకటేశ్వర్లు, గుంటూరి రవి, గుంటూరి సంజీవకుమార్, ఇమ్మడి వెంకటేశ్వర్లు, కానె రమేష్, జాజమ్ ప్రసాద్, చలువాది రవి, బుక్కా ప్రశాంత్, పంకు రాజగోపాల్, సల్లగొలుసుల బాలగురవయ్యలను నియమించారు.

రాచర్ల మండలం..

రాచర్ల మండల పార్టీ కమిటీ అధ్యక్షునిగా యేలం మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా ఎస్. రామకృష్ణారెడ్డి, షేక్ షరీఫ్ బాషా, జనరల్ సెక్రటరీలుగా మదిరె చంద్రశేఖర్‌రెడ్డి, బి. నాగేశ్వరరావు, చప్పిడి శ్రీనివాసులు, ట్రెజరర్‌గా దూదేకుల కాశయ్య, సెక్రటరీలుగా ఎం. మురళీమోహన్, ఏ. ప్రభాకర్‌రెడ్డి, మదిరె గుండారెడ్డి, పిల్లి రాజశేఖర్, షేక్ పల్నాటి సుభాని, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా బొడ్డు పవన్, దూదేకుల ఖాదర్‌వలి, మండ్లా వెంకటస్వామి, తలపాటి శేఖర్, దూదేకుల ఖాశీం, గంగుల పోలురాజు, బొగ్గ కాశీరావు, వేల్పుల సాయన్న, సిద్దం నరసింహులు, కైపా ఆదినారాయణరెడ్డి, చిట్టెం మార్క్స్, షేక్ రసూల్, బందం సంకుటాల, ఎం రామసుబ్బమ్మ, ఊసు నారాయణను నియమించారు.

బేస్తవారిపేట మండలం..

బేస్తవారిపేట మండల పార్టీ కమిటీ అధ్యక్షునిగా కొండా రఘునాథరెడ్డి, ఉపాధ్యక్షులుగా మొగుళ్లూరి భీమయ్య యాదవ్, సూరం సుబ్బారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా బండ్లమూడి తిరుపతయ్య, కారెపోతుల రంగయ్య, పల్లెబోయిన గోపాల్ యాదవ్, ట్రెజరర్‌గా మద్దుల కాశిరెడ్డి, సెక్రటరీలుగా పాశం అల్లూరయ్య, గోపు జగదీశ్వరరెడ్డి, సూరం గిరిధర్‌రెడ్డి, తమటం శ్రీనివాసరెడ్డి, పెరూరి గురవయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా ఎనుమల భూషయ్య, గలిజేరుగుళ్ల తిరుమలయ్య, కొఠారి గుమ్మడి, కాటం పోలురాజు, ద్వారకచర్ల శ్రీకాంత్‌రెడ్డి, ఆవులమంద గురవయ్య, పోతుల గోపాల్‌రెడ్డి, బోడిచర్ల వెంకట సుబ్బారెడ్డి, మేకల రమణయ్యను నియమించారు.

యర్రగొండపాలెం నియోజకవర్గం..

యర్రగొండపాలెం: మండల అధ్యక్షుడుగా కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, ఉపాధ్యక్షులుగా మేకల వెంకటేశ్వర్లు, పబ్బిశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శులుగా పణిదపు పేరయ్య, వెన్నా రమణారెడ్డి, మారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శులుగా షేక్ జానీబాష, ఉనాది వెంకటేశ్వరరెడ్డి, గుంటి పెద్ద అచ్చయ్య, ముటుకూరి ఇస్సాక్, రమావత్ లక్ష్మీబాయి, కోశాధికారిగా కొర్రప్రోలు జయరావు, కార్యవర్గ సభ్యులుగా కంచర్ల గాలెయ్య, గాలి వెంకటనారాయణరెడ్డి, బత్తుల ఆంజనేయులు, వెన్నా కాశిరెడ్డి, కుడుముల అంజి, దుద్దేల రామాంజిరెడ్డి, మాగుటూరి వెంకటేశ్వర్లు, పంది వెంకటేశ్వర్లు, రేల బాలగురవయ్య, కందుల తిరుమలకేశవ నియమితులయ్యారు.

పుల్లలచెరువు: మండల అధ్యక్షుడిగా బోగోలు సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షులుగా వల్లెబోయిన మల్లయ్య, అన్నగిరి నారాయణ, ప్రధాన కార్యదర్శులుగా ఆవుల సుబ్బారెడ్డి, పల్లె యోహాన్, గోగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, కార్యదర్శులుగా బైరెడ్డి బసివిరెడ్డి, జొన్నారపు వెంకటరెడ్డి, తంగిరాల పున్నారెడ్డి, యల్లారెడ్డి రోషిరెడ్డి, రమావత్ హరినాయక్, దేశావత్ దేవ్‌లనాయక్, కోశాధికారిగా ఆవుల రమణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా కేశనపల్లి గాలయ్య, పంచకట్ల కొండలు, గార్లపాటి బ్రహ్మయ్య, గడికోయ మరియబాబు, గొట్టిముక్కల వెంకటేశ్వర్లు, జక్కి వెంకటేశ్వర్లు, లింగం రవిచంద్రకుమార్, వేముల వెంకటేశ్వర్లు, కాస హనుమంతరావు, నక్కా ఆవులయ్య నియమితులయ్యారు.

త్రిపురాంతకం: మండల అధ్యక్షుడిగా సింగారెడ్డి పోలిరెడ్డి, ఉపాధ్యక్షులుగా చల్లా ఎల్లారెడ్డి, కంచుపాటి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శులుగా వల్లెం ఏడుకొండలు, భవనం వెంకటరెడ్డి, గొట్టిముక్కల ప్రసాద్, కార్యదర్శులుగా మూడం సిద్ధయ్య, కొడుగంటి లక్ష్మయ్య, నంబుల చిన్నరాజయ్య, కోట్ల గురవారెడ్డి, మాచర్ల కాశయ్య, కోశాధికారిగా గుమ్మా గురవయ్య, కార్యవర్గ సభ్యులుగా ధర్మవరపు గురవయ్య, పోల వెంకటనారాయణరెడ్డి, సరసాని శంకర్‌రెడ్డి, రావూరి శ్రీను, పి.చిన్న లక్ష్మీనారాయణ, పల్లె స్టీఫన్ ప్రేమ్‌కుమార్, దూదిపల్లి కొండారావు, రొడ్డ గంగరాజు, గుంపల కర్నా, మత్రాల గాంధీ నియమితులయ్యారు.

పెద్దారవీడు: మండల అధ్యక్షుడిగా పాలిరెడ్డి కృష్ణారెడ్డి, ఉపాధ్యక్షులుగా వజ్రాల ఆదిరెడ్డి, తోకల ఆవులయ్య, ప్రధాన కార్యదర్శులుగా ముల్లా సత్యనారాయణరెడ్డి, గాలి వెంకటేశ్వరరెడ్డి, వల్లెల ఈశ్వరరెడ్డి, కార్యదర్శులుగా వెన్నా వెంకటరెడ్డి, బొచ్చు వెంకటేశ్వరరెడ్డి, ముల్లా లక్ష్మిరెడ్డి, ఆనికాళ్ల రామిరెడ్డి, వెన్నా శివకృష్ణారెడ్డి, కార్యవర్గ సభ్యులుగా జడ్డా హెలన్‌కుమార్, అమృతపూడి కోటేశ్వరరావు, కోణంగి పెద్దిరాజు, దుగ్గెంపూడి జగన్‌మోహన్‌రెడ్డి, మోటకట్ల అక్కిరెడ్డి, గుర్ర ముత్యాలయ్య, మేకల లక్ష్మీనారాయణ, బుక్కసముద్రం కోటేశ్వరరెడ్డి, గొర్ల రాజారావు నియమితులయ్యారు.

పెద్దదోర్నాల: మండల అధ్యక్షుడిగా గంట వెంకటరామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఒంటేరు నాగేశ్వరరావు, వెన్నా కాశిరెడ్డి, ప్రధాన కార్యదర్శులుగా గోనావత్ లక్కు నాయక్, అమిరెడ్డి దేశిరెడ్డి, దూదేకుల దర్గయ్య, కార్యదర్శులుగా గుండారెడ్డి మల్లికార్జున రెడ్డి, మండ్లా వెంకటేశ్వరరావు, షేక్ జాఫర్, సింగా నాగేశ్వరరావు, రావికింది పుల్లారావు, కోశాధికారిగా వల్లభనేని మల్లికార్జున, కార్యవర్గ సభ్యులుగా దరశనం యేదు, వెన్నా కాశిరెడ్డి, శింగంశెట్టి బాల వెంకటేశ్వర్లు, రాజారపు కాశిరాములు, ఎలకపాటి విశ్వం, మండ్ల జ్యోతి, కోటి పాపయ్య, అలుగుల రత్నంరాజు, కొట్టె రోజిమేరి, సంద్రా హనుమంత్ నియమితులయ్యారు.

నిజాయితీ, నిబద్ధతతో పనిచేయాలి

● ఎమ్మెల్యే అన్నా రాంబాబు
● పోస్ట్ మాస్టర్ సుభానీ దంపతులకు ఘన సన్మానం


సుభానీ దంపతులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు, అధికారులు, నాయకులు

మార్కాపురం: ఉద్యోగులు నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తే సమాజంలో గౌరవం, గుర్తింపు లభిస్తాయని ఎమ్మెల్యే అన్నా రాంబాబు పేర్కొన్నారు. స్థానిక హెడ్ పోస్టు ఆఫీసులో పోస్ట్ మాస్టర్‌గా పనిచేస్తూ పదవీ విరమణ పొందుతున్న సయ్యద్ సుబానీని పోస్టల్ రిక్రియేషన క్లబ్ ఆధ్వర్యంలో ఏపీపీఈయూ రాష్ట్ర సహాయ కార్యదర్శి నూనె రమణారెడ్డి అధ్యక్షతన ఆదివారం ఘనంగా సన్మానించారు. ఎమ్మెల్యే అన్నా రాంబాబు మాట్లాడుతూ.. దాదాపు నాలుగు దశాబ్దాలకు పైగా పోస్టల్ శాఖలో సుబానీ సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తించి ప్రజల ఆదరాభిమానాలు చూరగొన్నారని అన్నారు. సుబానీ తనకు బాల్యమిత్రుడని, చిన్నప్పటి నుంచి సేవా దృక్పథంతో ఉండేవారని ప్రశంసించారు. వైఎస్సార్ సీపీ నేత, బీసీ సంఘ రాష్ట్ర అసోషియేషన్ అధ్యక్షులు పీఎల్పీ యాదవ్ మాట్లాడుతూ.. పదవీ విరమణ అనంతరం సుబానీ మరెన్నో మంచి కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పోస్టల్ సర్కిల్ సెక్రటరీ బి.శ్రీధర్ బాబు, రిటైర్డు ఏడీపీ సిద్దయ్య, రిటైర్డు డిప్యూటీ విద్యాశాఖాధికారి సీపీహెచ్ వెంకటరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షుడు ఇ.రంగస్వామి గౌడ్, ఎస్ఎస్ఓఎస్ ఎమ్‌హెచ్ శర్మ, ఎస్పీఓ కె.శ్రీనివాసులు, రిటైర్డు ఎస్‌పీవోహెచ్ డీఎఎస్‌వీ ప్రసాద్, ఎన్‌జీఓ యూనియన్ సెక్రటరీ వడ్లమాని శ్రీనివాస్, ఏపీయూడబ్ల్యూజే కౌన్సిల్ సభ్యుడు ఎన్‌వీ రమణ, మున్సిపల్ కౌన్సిలర్ సిరాజ్, శాసనాల వీర బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

నల్లమలలో భారీగా బెల్లం ఊట ధ్వంసం


నల్లమలలో బెల్లంఊటను ధ్వంసం చేస్తున్న సిబ్బంది


ఓబులాపురం నాటుసారా తయారీ కేంద్రాన్ని ధ్వంసం చేస్తున్న అధికారులు

● పోలీస్, సెబ్ అధికారుల ఆధ్వర్యంలో సంయుక్త దాడులు

పెద్దదోర్నాల: మండల పరిధిలోని పెద్ద మంతనాల, పణుకుమడుగు, తిమ్మాపురం గ్రామాల పరిధిలోని అటవీ ప్రాంతాల్లో పోలీస్, సెబ్ అధికారుల సంయుక్త దాడులు నిర్వహించి నాటు సారా తయారీ కోసం నిల్వ ఉంచిన బెల్లంఊటను ధ్వంసం చేశారు. జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నాటుసారా బట్టీలపై దాడులు నిర్వహించారు. నల్లమలలో జరిగిన దాడుల్లో సెబ్ అధికారులతో పాటు మార్కాపురం గ్రామీణ, పట్టణ, పెద్దదోర్నాల ఎస్సైలు వెంకటేశ్వర నాయక్, కోటేశ్వరరావు, అంకమ్మరావు పాల్గొన్నారు. దాడుల్లో 1900 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు.

గిద్దలూరు రూరల్: మండలంలోని ఓబులాపురం తాండా సమీపంలో నల్లమల అటవీ ప్రాంతంలో సెబ్ సీఐ అరుణకుమారి, ఎస్సై వి.మహేష్‌ల ఆధ్వర్యంలో ఆదివారం నాటుసారా తయారీ కోసం నిల్వ ఉంచిన 300 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశారు. ఓబులాపురం తాండా అటవీ ప్రాంతంలో కొందరు వ్యక్తులు నాటుసారా తయారు చేస్తున్నారని తెలియడంతో ఆ ప్రదేశంలో సోదాలు నిర్వహించగా నాటుసారా తయారీ కేంద్రాన్ని గుర్తించి బెల్లంఊటను ధ్వంసం చేశారు. అయితే అధికారులను గమనించి తయారీదారులు పారిపోయారు.

బేస్తవారిపేట: మండలంలోని జేబీకేపురం సమీపంలోని కొండల్లో నాటుసారా స్థావరాలపై ఎస్సై బి.నరసింహారావు ఆదివారం తనిఖీలు నిర్వహించారు. డ్రమ్ముల్లో నిల్వ ఉంచిన 350 లీటర్ల బెల్లంఊటను ధ్వంసం చేశారు.

సంక్షేమ పాలనకు ప్రజలు బ్రహ్మరథం


పార్టీలో చేరిన వారితో ఉడుముల శ్రీనివాసులురెడ్డి

● మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి
● నాయుడుపేట ఎస్సీ కాలనీలో 10 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరిక

కొనకనమిట్ల: రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అభివృద్ధి సంక్షేమ పాలనకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నారని వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం గొట్లగట్టు పంచాయతీ నాయుడుపేట ఎస్సీ కాలనీకి చెందిన టీడీపీ వార్డు మెంబర్ పులుకూరి రామయ్య, 10 కుటుంబాలకు చెందిన తన అనుచరులు పులకూరి థామస్, కోలా శాంసన్, రత్తయ్య, పిల్లనగ్రోవి జేమ్స్, కె.రాఘవులు, తలారి ఇసాకు, దంతెల డేవిడ్‌తో టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరారు. మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి, ఎంపీపీ మురళీకృష్ణయాదవ్, గొట్లగట్టు ఉప సర్పంచ్ గాడి కోనేటిరెడ్డి, మాజీ ఎంపీటీసీ గోనుగుంట్ల శ్రీనివాసులు వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై వైఎస్సార్ సీపీలో చేరామని, పార్టీ అభివృద్ధికి తమవంతు కృషి చేస్తామన్నారు. ఉడుముల మాట్లాడుతూ.. ప్రభుత్వం చేపడుతున్న పథకాలు పార్టీలకు అతీతంగా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మరోమారు అధికారంలోకి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ నాయకులు కరవర్ల జయానందం, రాజేష్, డేవిడ్, కోలా అనిల్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేతను కలిసిన ప్రధాన సలహాదారు


తిరుపాల్‌రెడ్డిని సన్మానిస్తున్న కామూరి రమణరెడ్డి

కొమరోలు: గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ నాయకుడు, మనోజ్ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ కామూరి రమణరెడ్డిని, రాష్ట్ర వ్యవసాయశాఖ ప్రధాన సలహాదారులు తిరుపాల్‌రెడ్డి ఆదివారం కొమరోలులో మర్యాదపూర్వకంగా కలిశారు. ఇడమకల్లు పర్యటన నిమిత్తం వచ్చిన తిరుపాల్‌రెడ్డి, కొమరోలులోని కామూరి రమణరెడ్డి గృహానికి వెళ్లి కొద్దిసేపు స్థానిక రాజకీయాలపై చర్చించారు. అనంతరం తిరుపాల్‌రెడ్డిని సన్మానించారు. ఎంపీపీ కామూరి అమూల్య, రామనారాయణరెడ్డి పాల్గొన్నారు.

న్యూ ఇయర్ సందడి


గొట్లగట్టు బస్టాండ్‌లో బేకరీ వద్ద కొనుగోలుదారులు


కేక్‌లతో కేజీబీవీ బాలికలు

కొనకనమిట్ల: మండల కేంద్రమైన కొనకనమిట్లతోపాటు గొట్లగట్టు, పెదారికట్ల తదితర గ్రామాల్లో నూతన సంవత్సర సందడి నెలకొంది. స్వీట్లు, కేక్‌లు, పండ్ల దుకాణాలు, బిర్యానీ సెంటర్ల వద్ద కొనుగోలుదారుల సందడి నెలకొంది. కొత్త సంవత్సరానికి ఆహ్వానం పలుకుతూ ప్రార్థనా మందిరాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు.

ఆటోను ఢీకొట్టిన లారీ

● ఐదుగురికి తీవ్ర గాయాలు
● ఒంగోలులోని త్రోవగుంట వద్ద ఘటన


కిమ్స్‌లో చికిత్స పొందుతున్న అమర్నాథ్

ఒంగోలు టౌన్: గుర్తు తెలియని వాహనం ఢీకొన్న ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు. నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన పలువురు ఆదివారం తెల్లవారుజామున 5.30 గంటల సమయంలో ఒంగోలులోని కల్వరి టెంపుల్‌కు ఒక ఆటోలో బయలుదేరారు. త్రోవగుంట సమీపంలోని మహాలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ వద్దకు రాగానే గుర్తు తెలియని లారీ వీరి ఆటోను ఢీకొట్టింది. ప్రమాద సమయంలో ఆటోలో ఆరుగురు ప్రయాణిస్తున్నారు. ఈదుమూడి గ్రామానికి చెందిన కొమ్మూరి అమర్నాథ్(12), కొమ్మూరి కుమారి, ఆటో డ్రైవర్ ముంగర సామేలుకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను కిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అమర్నాథ్ తలకు తీవ్రమైన గాయాలు కావడంతో వైద్యులు తక్షణమే శస్త్ర చికిత్స చేశారు. ప్రస్తుతం అతడి ఆరోగ్యం నిలకడగా ఉన్నట్టు సమాచారం. మిగిలిన వారు కూడా ఎమర్జెన్సీ వార్డులో చికిత్స పొందుతున్నారు. అలాగే ముంగర శ్యామల, ఇనగంటి కల్పనలకు కూడా గాయాలు కాగా వారికి వెంకట రమణ ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారు. కాగా ప్రమాదానికి కారణమైన లారీ ఆగకుండా వెళ్లిపోయింది. తాలుకా పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. మంచు కురుస్తుండటంతో రోడ్డు పక్కన ఆటో ఆపి అద్దాలు తుడుచుకుంటుండగా వెనక నుంచి వేగంగా వచ్చిన లారీ ఢీకొట్టి వెళ్లిపోయినట్లు తెలిసింది.

చెరువు కట్టపై వీధిలైట్లు ప్రారంభం

- రూ.5 లక్షలతో విద్యుదీకరణ
- 5 దశాబ్దాల సమస్యకు పరిష్కారం



వీధిలైట్లను ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ ఇస్మాయిల్, పక్కన అధికారులు, వైఎస్సార్ సీపీ నాయకులు

మార్కాపురం: మార్కాపురం చెరువు కట్టపై రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి కృషితో 5 లక్షల రూపాయలతో వీధి లైట్లు ఏర్పాటు చేసినట్లు మున్సిపల్ వైస్ చైర్మన్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 5 దశాబ్దాలుగా చెరువు కట్టపై వీధి లైట్లు లేవని, రాత్రిపూట తరచూ ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అధికారులతో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకుని విద్యుత్ స్తంభాలు, లైట్లు ఏర్పాటు చేయించారన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, వైస్ చైర్మన్–2 అంజమ్మ శ్రీనివాసులు, కౌన్సిలర్లు బుశెట్టి నాగేశ్వరరావు, భాగ్యలక్ష్మి, చాటకొండ చంద్ర, దారివేముల హర్షిత, దొడ్డ భాగ్యలక్ష్మి నాగిరెడ్డి, షేక్ షెక్షావలి, విద్యుత్ శాఖ డీఈ షియానాయక్, మున్సిపల్ డీఈ సుబానీ, ఎఈ ఆదినారాయణ, కోఆప్షన్ సభ్యులు అమీరుల్లాఖాన్, మయూరి ఖాశీం, కాంట్రాక్టర్ భాస్కర్‌రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శి బొగ్గరపు శేషయ్య, నాయకులు రంగయ్య, ఆసీఫ్‌ఖాన్, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

ఆటో బోల్తా.. ఇద్దరికి గాయాలు

పొదిలి రూరల్: ఆటో బోల్తా పడి ఇద్దరికి గాయాలైన సంఘటన పొదిలి మండలంలోని సలకనూతల సమీపంలోని కంకర మిల్లు వద్ద ఆదివారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మార్కాపురం వైపు నుంచి పొదిలికి వస్తున్న ప్యాసింజర్ ఆటోలో మూగచింతల గ్రామానికి చెందిన ఎం రత్తమ్మ, గొట్లగట్టు గ్రామానికి చెందిన దినేష్ పొదిలి రావడానికి ఎక్కారు. మార్గమధ్యంలో అదుపు తప్పి ఆటో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న రత్తమ్మకు వేలు తెగిపోగా, దినేష్‌కు కుడి కాలికి తీవ్ర గాయమైంది. క్షతగాత్రులను 108 వాహనంలో పొదిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఒంగోలు జీజీహెచ్‌కు తరలించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం: ముఖ్యమంత్రి సహాయ నిధి కింద గిద్దలూరు నియోజకవర్గ పరిధిలోని ఆరుగురు లబ్ధిదారులకు మంజూరైన 12.21 లక్షల రూపాయల చెక్కులను గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు పంపిణీ చేశారు. అర్థవీడు మండలం యాచవరం గ్రామానికి చెందిన పరిమళ్ల రమేష్‌కు రూ.3 లక్షలు, చిన్న కందుకూరుకు చెందిన వల్లెల వెంకటరామిరెడ్డికి రూ.4 లక్షలు, ఆకవీడుకు చెందిన లక్ష్మణాచారికి రూ.1.20 లక్షలు, కొమరోలు మండలం పుల్లారెడ్డిపల్లికి చెందిన సర్గు జయరామిరెడ్డికి రూ.3 లక్షల, గిద్దలూరు మండలం సూరేపల్లికి చెందిన గొంటు పెద్ద సుబ్బారెడ్డికి రూ.85 వేలు, రాచర్ల గ్రామానికి చెందిన కె.రామిరెడ్డికి రూ.16 వేల చెక్కును మార్కాపురం పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే అన్నా రాంబాబుకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.

మహిళలకు చీరల అందజేత



బసవాపురంలో చీరలు పంపిణీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

ముండ్లమూరు: మండలంలోని బసవాపురంలోని చర్చిలో ఆదివారం నూతన సంవత్సరం సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మహిళలకు ఆదివారం చీరలు పంపిణీ చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు నాదమానూరి చెంచయ్య, సర్పంచ్ జమ్ముల గురవయ్య అందించారు. ఎంవీ శేషయ్య, గోవిందు, గాలియ్య, సుబ్బారావు, వెంకటరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఉత్సాహంగా ఆడుదాం ఆంధ్రా పోటీలు



తాడివారిపల్లిలో ఆటల పోటీలు ప్రారంభిస్తున్న సర్పంచ్, వైస్ ఎంపీపీ తదితరులు

తర్లుపాడు: మండలంలోని తాడివారిపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఆదివారం నిర్వహించిన ఆడుదాం ఆంధ్రా పోటీలను స్థానిక సర్పంచ్ జాన్ రత్నం, వైస్ ఎంపీపీ కందుల సుజాత, మంగళకుంట వైస్ సర్పంచ్ గుమ్మా రాజేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. క్రీడల్లో భాగంగా వాలీబాల్, క్రికెట్, ఖోఖో, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలు నిర్వహించారు. మహిళలు, యువకులు, పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలను సచివాలయం అధికారులు, వైఎస్సార్ క్రాంతి పథం ఏపీఎం పిచ్చయ్య పర్యవేక్షించారు.

దిగువమెట్టలో కార్డన్ సెర్చ్

గిద్దలూరు రూరల్: మండలంలోని దిగువమెట్ట గ్రామంలో స్థానిక సీఐ దేవ ప్రభాకర్, ఎస్సై మహేష్ తన సిబ్బందితో ఆదివారం వేకువ జామున కార్డన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో కోటా సత్యమాంబదేవి

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి అర్చనలు, సహస్రనామ, కుంకుమపూజలు, అఖండ హారతి పూజలు చేశారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.